www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 94 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 17 JULY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## రెండు తెలుగు రాష్ట్రాలు జలవివాదాలకు చెక్




- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం ...(మిగతా 4లో)



## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన ...(మిగతా 4లో)



## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

**పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు ...(మిగతా 4లో)

## సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేద్కర్ ఊహించలేదు
- దళిత బంధు సాధన సమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు- పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి ...(మిగతా 4లో)

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు



- 42 శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** 25వేల మంది బీసీలు ప్రజా ప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ...(మిగతా 4లో)

## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- కోటి మందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, ప్రజాదర్బార్ :** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు-చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. ...(మిగతా 4లో)

# గుమస్తా సంఘం అధ్యక్షులుగా బాల ఆంజనేయులు

**ప్రధాన కార్యదర్శిగా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవం**



**నిజామాబాద్ జూలై, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. గుమస్తా సంఘంలో మొత్తం 300 మంది ఓట్లు ఉండగా 278 ఓట్లు పోలయ్యాయి. సోమవారం గుమస్తా సంఘంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు. గుమస్తా సంఘం అధ్యక్షుడిగా బాల ఆంజనేయులు 204 భారీ ఓట్లతో ప్రత్యర్థి కొక్కు నర్సయ్య పై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా రాజ్ గణేష్ 27 ఓట్ల తో గెలుపొందారు. కోశాధికారిగా వెంకటేష్ 20 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సంబరాలు నిర్వహించారు. వ్యాపారులు గుమస్తా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. దాడువాయి సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.

# బింగి దొడ్డి స్టేజి దగ్గర రైతులు నిరాసన

**రాష్ట్ర టీఆర్ఎస్ నాయకుడు వెంకట రాములు**
**రైతుల పట్ల ప్రభుత్వానికి డిమాండ్**





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 16 (ప్రజా దర్బార్):**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగు దొడ్డి గ్రామంలో నేడు రైతులు పత్తి చెట్లు పట్టుకొని నిరాసన కార్యక్రమాన్ని నేడు బిగి దొడ్డి స్టేజి మీద ఐజ గద్వాల రోడ్డుమీద రైతులు నిరాస న తెలియజేస్తూ.. ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ బింగి దొడ్డి గ్రామం తో పాటు 100 గ్రామాల రైతులకు వారి సమస్యలు వారి గోస ఆ సమస్యలను వెంటనే తీర్చాలని కలెక్టర్ అదేవిధంగా ఆర్గనైజర్ లను ఈ రైతులకు ఏ సమస్యలు ఉన్నాయో అవి ప్రభుత్వం వెంటనే తీర్చాలని పార్టీ తరపున ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నాం అని రాష్ట్ర నాయకుడు నాగరిదొడ్డి వెంకట రాములు బి ఆర్ఎస్ పార్టీ తరపున రైతులకు వెంటనే సమస్య తీర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



# కొత్త బజారు ప్రజలు మారిన పిన్ కోడ్‌ను ఉపయోగించుకోవాలి

**మహబూబాబాద్ పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఎండి నయీముద్దీన్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) జూలై 16 (ప్రజాదర్బార్):**
మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు (న్యూ ఆబాది) ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 506101 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి 506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫిస్ ఎండి నయీముద్దిన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సిద్ధులూర్ పాయగా సర్వే నం.176


# కబ్జాకోరుల చేతిలో బందీ

**పంటలు నాశనం... కబ్జా కోరుల పన్నాగం**





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జులై16(ప్రజాదర్బార్)**
వికారాబాద్ మండలం సిద్దులూర్ పాయగా రెవెన్యూ పరిధిలోని 176 సర్వే నంబర్ లో దొంగలు పడ్డారు.కొందరు బడా నాయకులు పేదల భూములను ఆక్రమించుకొని పేదల కడుపులు కొడుతున్నారు.వ్యవసాయం చేస్తే తప్ప బ్రతకాలేని బ్రతుకులు వారివి కాగా,వారికి ప్రభుత్వం ఇచ్చిన భూములను బలవంతంగా లాక్కుంటున్నారు.కబ్జా కోరులు ముందుగా ఆ సర్వే నంబర్ లో ఉన్న రైతుల వద్దకు స్థానిక నాయకులను పంపుతారు.నయనో బయనో ఇస్తామని నచ్చజెపుతారు.తరువాత భూములు అప్పగిస్తే సరే,లేదంటే రైతులు వేసిన పంటలను నాశనం చేసి మరి లాక్కునేందుకు వెనుకాడారు.సిద్ధులూర్ పాయగా రెవెన్యూ లోని సర్వే నంబర్ 176లో ప్రభుత్వ భూమిని 1979 లో పేద రైతులకు అప్పట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది.ఇది కొందరు బడా నాయకులు ఈ భూమి పై కన్నేసి లాక్కుంటున్నారు.గత రెండు రోజుల క్రితం 176 సర్వే నంబర్ లోని 2 ఎకరాల 20 గుంటల భూమిలో రైతు శంకరయ్య వేసిన కంది పంటను అక్రమార్కులు పంటను జేసీబీ తో నాశనం చేశారు.పంట నాశనం అయ్యిందని చూసిన రైతు శంకరయ్య,అతని కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా ఏడ్చారు.ఈ ఉద్దంతం చూసిన కోటలగూడ గ్రామానికి చెందిన రైతులు భగ్గుమన్నారు.ఈ ఆక్రమణలను నిరసిస్తూ కోటాలగూడ గ్రామంలోని పలువురు రైతులు పంట నాశనం చేసిన వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా రైతులు పలువురు మాట్లాడుతూ....రైతుల భూములను అక్రమార్కులు లాక్కుంటున్న అధికారులు చర్యలు తీసుకోక పోవడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.మాజీ ఆర్మీలు అంటూ వస్తూ పట్టాలు ఉన్న దళిత,బడుగు బలహీన వర్గాల భూములను లాక్కోవడం న్యాయం కాదన్నారు.సిద్ధులూర్ పాయగా రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 176 లో 222 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని,అందులో ఉన్న భూమిని 1979లో కోటాలగూడ గ్రామానికి చెందిన పలువురు రైతులకు ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు.ఆ భూమిలో కొందరు మాజీ ఆర్మీలకు కొంత భూమి కేటాయించిందని తెలిపారు.ఆ సర్వే నంబర్ లోనే రైతులకు పట్టాలు ఇచ్చిన భూమిలో కొందరు రైతులు సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు.గత కొన్ని ఏండ్లుగా రైతులకు పట్టాలు ఇచ్చిన భూములను బడా నాయకులు పేద రైతుల నుంచి దౌర్జన్యంగా గుంజుకుంటున్నారని అన్నారు.అందరి భూములను గుంజుకొని సిండికేట్ లో కొందరు బడా వారికి అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.దళిత రైతు అయిన శంకరయ్య భూమిలో వేసిన కంది పంటను జేసీబీలతో నాశనం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని





అన్నారు.ప్రభుత్వం స్పందించి రైతులకు పట్టాలు ఇచ్చిన వాటిని తిరిగి రైతులకు అప్పగించాలని,ప్రస్తుతం కబ్జాలకు పాల్పడుతున్న వారిని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సర్వే నంబర్ లో ఉన్న మొత్తం భూమిని సర్వే చేసి ఎంత మంది రైతులు ఉన్నారు.ఎంత మంది మాజీ ఆర్మీ వారికి కేటాయించిందని అధికారులు గ్రామస్తులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఘనంగా పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం

**రాష్ట్రం సుభిక్షంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ధూపదీప నైవేద్యం అర్చక సంఘం వారి తలపెట్టిన మహా చండీ యాగం**
**తరలి వచ్చిన సంగారెడ్డి జిల్లా ధూపదీప నైవేద్యం అర్చక సంఘం**
**రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన అర్చక సంఘం సభ్యులు**





**ప్రజాదర్బార్,జూలై 15(సంగారెడ్డి)**
రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం తలపెట్టిన పంచ కుండాత్మక చండీ కుబేర పాశుపత యాగానికి రాష్ట్ర నలుమూలల నుండి అలాగే స్థానిక సంగారెడ్డి జిల్లా నుండి దూపదీప నైవేద్య అర్చక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని అధ్యక్షులు అడివయ్య స్వామి మాట్లాడుతూ జిల్లా నుండి అర్చక సంఘం సభ్యులు తరలి వెళ్లి ఆ యొక్క చండీ యాగంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నామని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండి అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఈ మహా యాగాన్ని తలపెట్టామని అందుకు ఈ కార్యక్రమం ముందుండి నడిపించినటు వంటి రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మను ఘనంగా సన్మానించుకున్నామని సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శంభు ప్రసాద్, సహకార కార్యదర్శులు రవీందర్ స్వామి, గోవింద చారి, రమేష్ స్వామి, ఉపాధ్యక్షులు సంగయ్యస్వామి, బాలకృష్ణ జోషి, నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ సంగమేశ్వర స్వామి, సంగారెడ్డి శాంత కుమార్, జహీరాబాద్ శ్రీశైలం స్వామి, పండరిస్వామి , అడివయ్య స్వామి,అనిల్ స్వామి స్వామి, కన్వీనర్లు, సిద్ధయ్య స్వామి, శ్రీకాంత్ స్వామి, వీరన్న స్వామి,నాగరాజు స్వామి, అయ్యగారి వెంకటేశం, వీరన్న స్వామి, రవీందర్ స్వామి,శేఖర్ స్వామి, వీరేశం స్వామి, సాయి స్వామి మునెప్ప స్వామి, చంద్రప్ప స్వామి, గురు చరణం, రామశర్మ,నాగభూషణ స్వామి, ఓంకారం, అంజయ్య స్వామి, చంద్రకాంత్ స్వామి, సంతోష్ స్వామి, మహేశ్వర్ స్వామి, శీలం కోటి, అశోక్ స్వామి,బసవయ్య స్వామి, జగదీశ్వర్, పరమేశ్వర్, సంగప్ప, సంతోష్, సిద్దయ్య స్వామి, సంఘయ్య స్వామి, దామోదర్ స్వామి, చంద్రశేఖర్ స్వామి, శివలింగస్వామి, రాజుస్వామి, శివకుమార్ స్వామి, రామ్ రెడ్డి, విటల్ చారి, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత..!!



**జూలూరుపాడు (ప్రజా దర్బార్) జులై 16**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని చింతలతండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తూ భానోతు తరుణ్ ప్రమాదవశాత్తు గత ఎనిమిది నెలల క్రితం విద్యుత్ షాక్ తో మరణించాడు. అయితే మరణించిన తరుణ్ సతీమణి అనూషకు బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆ శాఖ ఏడిఈ రవికుమార్ 4.50.000వేల రూపాయలు విలువ గల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఈ నరసింహారావు, ప్రవీణ్, చింతలతండా మాజీ సర్పంచ్ రాములు, సుబ్బారావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం,**
**భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణా రాష్ట్రం.**
ఫోన్.08743-232428

ఆర్.సి.నం..డి6/194/2017 ఈ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండరు ప్రకటన తేది: 12.07.2025

ది.01.08.2025 నుండి ది.31.07.2026 వరకు ఒక సం.ర కాలమునకు దేవస్థానమునకు నిత్యాన్నదాన సత్రము మరియు పడితరమునకు అవసరమైన పాలు, పెరుగు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండరు, డాక్యుమెంట్స్ డౌన్లోడ్ తేది. 18.07 2025 ఉదయం గం. 11.00 ల నుండి, టెండరు దాఖలుచేయు చివరి తేది.25.07.2025 ఉదయం గం.11.00 వరకు, టెక్నికల్బిడ్ తెరచు తేది. 25.07.2025 ఉదయం గం.11.30 లకు, ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది. 25.07.2025 మధ్యాహ్నం గం.12.00 లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- ఎల్. రమాదేవి
కార్యనిర్వహణాధికారి

R.O. No.:5065-PP/CL/ADVT/1/2025-26

# సంపాదకీయం

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెట్టి 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మి నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

### విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలి

### మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆకస్మిక తనిఖీ

### సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన

### ఉపాధి హామీ కింద ప్రహరీ నిర్మించాలి

### లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**:వేములవాడ, జూలై - 16, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి , ప్రీప్రైమరీ,ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశు భ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు.బడి బాట కార్యక్రమం లో ఏమి చేశారని ప్రశ్నించారు.ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.

**ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి**

ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

**సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన**

విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు.విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.

**లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి**

అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు.అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

# అధునాతన క్యాన్సర్ పరిశోధనలో వి.జగన్మోహన్ రెడ్డికి పీహెచ్డీ



**పటాన్ చెరు, జూలై 16, (ప్రజాదర్బార్):**

క్యాన్సర్ నిరోధక ఔషధ అభివృద్ధి రంగానికి గణనీయమైన సహకారాన్ని అందించిన, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వి. జగన్మోహన్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ట్రయాజోల్ హైబ్రిడ్ నైట్రోజన్ హెటెరోసైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ, జీవ మూల్యాంకనంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. క్లిక్ కెమిస్ట్రీ, రామాచారి OrgAKC పద్ధతులను ఉపయోగించి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి నూతన సల్ఫోనిల్-1,2,3- ట్రయాజోల్-పిరిమిడిన్ హైబ్రిడ్ లను సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. ఈ సమ్మేళనాలు వివిధ మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా శక్తివంతమైన ఇన్ విట్రో సైటోటాక్సిసిటీని ప్రదర్శించాయన్నారు. HeLa, MCF-7, A-549 and EGFR నిరోధక పరీక్షలలో ప్రామాణిక ఔషధ ఎర్లోటినిబ్ ను అధిగమించినట్టు తెలియజేశారు. డాక్టర్ రెడ్డి అభివృద్ధి చేసిన ఉత్పన్నాలు రొమ్ము క్యాన్సర్ కణ తంతువులు MCF-7 and MDA-MB-231 లకు వ్యతిరేకంగా ఆశాజనకమైన కార్యాచరణను చూపాయన్నారు. EGFR, ట్యూబులిన్ పాలిమరైజేషన్ వంటి కీలకమైన క్యాన్సర్ సంబంధిత మార్గాలను లక్ష్యంగా చేసుకోవడంలో ట్రయాజోల్-ఆధారిత స్కాఫోల్డ్ ల చికిత్సా సామర్థ్యాన్ని ఆయన పరిశోధన విశ్లేషించినట్టు తెలిపారు. డాక్టర్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జీవాలకు సీజనల్‌గా వచ్చే వ్యాధులకు ప్రభుత్వం అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయాలి

### గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

### జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివిహెచ్‌ఓ కు వినతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) జులై 16 (ప్రజాదర్బార్):**

సీజనల్ గా వచ్చే వ్యాధులకు జీవాలకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు వ్యాక్సిన్లు ఉచితంగా పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొల్లం అశోక్ పాల్గొని గ్రామాలలో సీజన్ లో వచ్చే వ్యాక్సిన్స్ సరైన సమయంలో రావడం లేదని, దాని ద్వారా గొర్రెల పెంపకం దారులు ప్రైవేటు వైద్యంపై ఆధారపడాల్సిన అవసరం వస్తుందని, ఇదే అదునుగా చూసి ప్రైవేట్ వ్యాపారస్తులు వెయ్యిల రూపాయలు గొర్ల కాపరులను మోసం చేస్తున్నారని, కాబట్టి నీలి నాలుక వ్యాధి వచ్చే సమయంలో గొర్రెలు, మేకలకు సంబంధించిన బ్లూటంగ్ వ్యాక్సిన్ ప్రభుత్వం సరఫరా నిలిపివేసిందని, దానిని వెంటనే పునరుద్ధరించి ఈ సీజన్ కు గొర్రెల పెంపకం దారులకు ఉచితంగా వ్యాక్సిన్ సీజన్ లో వచ్చే వ్యాధులకు మందులు ఇవ్వాలని వారు కోరారు. గత రెండు సంవత్సరాలుగా గొర్రెలు, మేకలకు ప్రభుత్వం సరఫరా చేసే నట్టల మందు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నట్టల మందులను వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మండలాలలో ప్రభుత్వ పశు వైద్యశాలకు సరైన మందులు ప్రభుత్వ నుండి రావడం లేదని.., సరఫరాను పెంచాలని గొర్రెలు, మేకలకు సరిపోను మందులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని, పశు సంవర్ధక శాఖ మంత్రి కూడా ఉన్నారు కాబట్టి పశువుల మందుల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టి మందులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వెటర్నరీ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, శిధిలావస్థలో ఉన్న పశు వైద్యశాలలను గుర్తించి నూతన భవనాలను నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గంద్రకోట కుమార్, చలగోల్ల మల్లయ్య, కుండే అశోక్, నేతుల రాకేష్, దేవనబోయిన శ్రీను,అమడగని దామోదర్, రఘు, బెల్లి రాజు, గూదే రమేష్, ఎడ్ల శ్రీను, ప్రభుత్వ పశు వైద్యులు అశోక్ ,వెంకన్న,విజయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

### కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి

### డిప్యూటీ సీఈఓ,ఈవీఎం నోడల్ అధికారి హరి సింగ్



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 16 (ప్రజాధర్బార్ ):**

బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను రాష్ట్ర స్థాయి బృందం డిప్యూటీ కలెక్టర్ (సీఈఓ కార్యాలయం) ఎస్.చెన్నయ్య, ఈవీఎం కన్సల్టెంట్ ప్రసాద్,జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ భద్రత, ప్రవేశ నియమాలు,సీసీ కెమెరాల పర్యవే క్షణ,నమోదు పత్రాలు మొదలైన అన్ని అంశాలపై సమగ్రంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ హరి సింగ్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం లేకుండా,ఎన్నికల కమిషన్ జారీ చేసిన అన్ని మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ లోపల మరియు బయట భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలన్నారు. నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ జరుగుతుండాలని సూచించారు. ప్రతి రికార్డులో అన్ని వివరాలు స్పష్టంగా అందు బాటులో ఉండేలా చూసుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు- ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## రెండు తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది.

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

పారిపోయిందని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిందని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.


## రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

**భూభారతి చట్టం ద్వారా రైతులకు పూర్తి న్యాయం**

**రెవెన్యూ సదస్సుల సమయంలో ఇచ్చిన దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేస్తాం**

**రైతుల సమస్యలు పరిష్కరించటమే ముఖ్యమంత్రి లక్ష్యం**

**రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి**



**ప్రజాదర్బార్, యాచారం, జూలై 16:** రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, రైతులను రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిప్పించుకోరాదని భూభారతి చట్టం తీసుకొని వచ్చిందే రైతులకు పూర్తిగా న్యాయం చేయటానికి అని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ మధు రెడ్డి కోదండ రెడ్డి అన్నారు. బుధవారం రోజు యాచారం మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ఆయన తహసిల్దార్ అయ్యప్పతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని పత్రాలు సరిగ్గా ఉంటే వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. భూభారతి చట్టం ద్వారా రైతులకు పూర్తి న్యాయం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణిని రద్దుచేసి దాని స్థానంలో భూభారతిని తీసుకొని వచ్చారని అన్నారు. రెవెన్యూ సదస్సుల సమయంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో ఆలోచన చేసి రైతులకు న్యాయం చేసేందుకు ఈ భూభారతి చట్టాన్ని తీసుకొని వచ్చారని, కావున యాచారం మండలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. చాలామంది రైతులకు అన్ని పత్రాలు ఉన్నా కానీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని కావున మరోసారి ఇలా జరగకుండా రైతు దగ్గర ఉన్న అన్ని పత్రాలను పరిశీలించి వారి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా అడుగు వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే రైతుల పత్రాలను చూసి, అర్హులైన రైతులందరి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం




**చేవెళ్ల, జులై 16 (ప్రజాదర్బార్):** పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషిచేయ్యాలని పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం మన అందరి కర్తవ్యం అని చేవెళ్ల మున్సిపల్ బీజేపీ పార్టీ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లో శ్రీ పోచమ్మ ఆలయ ఆవరణ లో తల్లికి వందనం కార్యక్రమం లో భాగంగా చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న వాయు కాలుష్యం పెరిగిపోతోందని,మానవ ప్రేరిత చర్యల వల్ల వాతావరణంలో కొన్ని విషపూరితమైన వాయువులు చేరి, ప్రాణవాయువు తగ్గిపోతోందని పేర్కొన్నారు.దీని కారణంగా అనేక రకాలైన శ్వాస రోగాలు, క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఒక వృక్షాన్ని నాటాలని సూచించారు.వేగంగా విస్తరిస్తున్న ఈ కాలుష్యం వల్ల సహజంగానే సమస్త ప్రాణికోటి,వృక్షజాతులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గుడెపు పాండు, రంగా రెడ్డి,నాయకులు పెంజర్ల అనంత్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే కీలకం



**హన్మకొండ ప్రజాదర్బార్ జూలై 16:** పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యం అని జాతీయ గణాంక కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి అన్నారు. జాతీయ గణాంక కార్యా లయం 75 వ వార్షికోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వము యొక్క జాతీయ గణాంక కార్యాలయము అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి వరంగల్ సిబ్బంది తో కలిసి బుధవారం హనుమకొండలో లష్కర్ బజార్ యందు ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ప్రాంగణములో రావి, నేరేడు, వేప వంటి నీడనిచ్చే చెట్ల కోసము, వాటి మొక్కలను నాటి, వారి సామాజిక బాధ్యతను చాటుకొన్నారు.ఈ సందర్భముగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు జ్ఞాపికగా గోడ గడియారమును బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ, అనంత జీవుల మొనగడకు చెట్లు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు బిక్రమ్ సింగ్, శ్రవణ్ మొదలగు అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందజేత



**దండేపల్లి, జూలై 16(ప్రజా దర్బార్) :** దండేపల్లి ఉన్నత పాఠశాలలో 2001 -02 పదవ తరగతికి చెందిన బొలిశెట్టి జ్యోతికి రూ.30 వేల అర్థిక సహాయం అందజేశారు. జ్యోతి భర్త ఇటీవల చనిపోగా మిత్రులంతా కలిసి అపదలో ఉన్న మిత్రురాలికి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడ ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్‌లో వసూళ్ల దందా

## ప్రతి పార్సెల్ కి 10 లేదా 20 రూపాయలు వసూళ్లు




**ప్రజాదర్బార్ ఫోకస్, కోదాడ, జులై16( ప్రజా దర్బార్):** తెలంగాణ రాష్టం లో ఆర్టీసీ సేవలు మరింతగా ప్రజలకు చేరువుగా ఉండాలి అని టి ఎస్ ఆర్ టి సి సద్దుదేశంతో ప్రజలకు తక్కువ ఖర్చుకే రవాణా చార్జీలను తగ్గిస్తూ వారి యొక్క అవసరాలకు అనుగుణంగా కార్గో పార్సిల్ సర్వీసును ప్రారంభించింది. ప్రైవేట్ సర్వీసులతో పోల్చుకుంటే ఆర్టీసీ కార్గో సర్వీస్ లో రవాణా చార్జీలు చాలా తక్కువ. అందులోనూ అనుకున్న సమయానికి కచ్చితంగా పార్సిల్ వస్తుంది. కాబట్టి వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు సాధారణ ప్రజలతో సహా ఈ కార్గో సర్వీస్ కి ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. ఈ పార్సెల్స్ కి బరువును బట్టి కిలోమీటర్ లను బట్టి కార్గో సర్వీస్ డబ్బులు వసూలు చేస్తుంది. ఉదాహరణకి 50 కిలోమీటర్ల వరకు అయితే 25 కేజీల బరువు లోపు ఉన్న ఏదైనా పార్సిల్ 35 రూపాయలు ఛార్జ్ చేస్తారు.ఈ 35 రూపాయలు ఛార్జికి అదనంగా హమాలీ ఎగుమతి,దిగుమతికి కలిపి 20 రూపాయలు,కండక్టర్ చార్జీ, ఇన్సూరెన్స్ చార్జీ, జిఎస్టి చార్జీ కలిపి 95 రూపాయలు గా ఆర్టీసీ నిర్ణయించింది.ఈ విధంగా దూరాన్ని, పార్సిల్ యొక్క బరువును బట్టి చార్జీ వసూలు చేస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా కోదాడ కార్గో పార్సెల్ సర్వీసులో ఈ చార్జీలే కాకుండా అందనపు వసూళ్ల దందా నడుస్తుంది. అదేమిటి అంటే ఏ పార్సిల్ అయినా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సర్వీసు నుంచి పార్సిల్ లు వస్తే దానికి పది రూపాయల నుండి ఇరవై రూపాయలు వసూలు చేస్తున్నారు.ఈ దందా కొన్ని సంవత్సరాలుగా బాహాటంగానే నడుస్తుంది. నిజానికి ఇవేమీ చెల్లించవలసిన అవసరం లేదు.రోజుకి100 కి పైగా పార్సెల్ లో కోదాడ ఆర్టీసీ కార్గో కు వస్తాయి. ఆ విధంగా ఒక్కొక్క పార్సిల్ కి పది రూపాయల నుండి 20 రూపాయలు వసూలు చేసుకున్నారు.అంటే అక్రమంగా ఎంత డబ్బులు సంపాదిస్తున్నారో ఇట్టే అర్థం అయిపోతుంది. ప్రతిరోజు 1000 నుండి 1500 రూపాయలు పైనే దర్జాగా వసూలు చేస్తున్నారు.ఇది తెలియక కస్టమర్లు ఆర్టీసీ రూల్స్ అనుకుని అడిగినంత చెల్లిస్తూ, కొంతమంది కస్టమర్లు అదేమిటి అని అడిగితే డబ్బులు తీసుకోవడం మాకు ఆనవాయితీయే అన్నట్టుగా మాట్లాడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.ఈ దందా వ్యవహారంపై సంబంధిత డిపో మేనేజర్ ను అడుగగా అవును వారికి టిప్పు రూపం లో ఇవ్వాలి కదా ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే డిపో సిఐ, కార్గో నిర్వాహకులను వివరణ అడగమనటం గమనార్హం. ఇప్పటికైనా ఆర్టిసి ఉన్నతాధికారులు సమగ్ర విచారణ నిర్వహించి కార్గో సర్వీస్ నిర్వహణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు.

**కోదాడ డిపో సి ఐ నాగశ్రీ**

కోదాడ ఆర్టీసీ కార్గో లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్సిళ్ల పై ఎవరూ అదనంగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు.దీనిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు

**కోదాడ,జులై16(ప్రజాదర్బార్):** ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆషీఫా లను అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కళలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం



**నిజామాబాద్ జూలై 16 : ప్రజా దర్బార్ ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11.05 గంటలకు డిచ్పల్లిలోని పోలీస్ బెటాలియన్ కు చేరుకున్న గవర్నర్ ను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యులు కేఆర్. సురేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి తదితరులు గవర్నర్ కు సాదర స్వాగతం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, బెటాలియన్ గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్నతాధికారులతో కలిసి గవర్నర్ మొక్కలు నాటారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో గవర్నర్ తెలంగాణ విశ్వ విద్యాలయానికి చేరుకుని, స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



# భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి జులై 16.**

భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిబి అంతం మనందరి పంతం - వైద్యాధికారి డాక్టర్ రవికుమార్

**మరిపెడ ప్రజా దర్బార్ జులై 16 :-**

మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి అధ్యక్షతన నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం సన్నాహక సమావేశం బుధవారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా టీబి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 17వ తారీకు నుంచి 31 వ తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. క్షయ వ్యాధి లక్షణాలు వారాలకు నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలిగా లేకపోవడం వంటి లక్షణాలున్నవారు క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలని టి బి మందులు వాడుతున్నటువంటి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించుటకు దాతలు ముందుకు కావాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ల మంగమ్మ, సుదర్శన్, చార్యులు, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, జయరాం, సాయికృష్ణ పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూలై, 16,**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్.తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన యం.మహేష్ కు రూ.18,500. కోట వెంకటేష్ కు రూ.32,500. ఎ.ప్రసాద్ కు రూ.26,000.మహమ్మద్ షహనాజ్ బేగం కు రూ.60,000. షహీన్ ఫాతిమా కు రూ.49,000.కొంగరి ఎల్లేష్ కు రూ.60,000.ల చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడమే మన ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో. లబ్దిదారులు, నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జి ప్రోడక్ట్ మేళాను ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్

## కుట్టుమిషన్ శిక్షణ పత్రాల పంపిణీ



**కొత్తూరు జూలై 16 (ప్రజా దర్బార్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికను పురస్కరించుకొని కొత్తూరు మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు పాత మునిసిపల్ కార్యాలయం వద్ద స్వయం సహాయక సంఘాల ప్రోడక్ట్ మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అయిన వారికి చైర్ పర్సన్ చేతుల మీదుగా శిక్షణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇలాంటి ఉత్పత్తులు ఎన్నో తయారు చేసి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సంఘాల వారు తయారు చేసిన తినుబాండారాలు చాలా రుచికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్ బాలాజీ , మునిసిపల్ కౌన్సిలర్ లు మాదారం నర్సింహా ,జె, కరుణ శ్రీ , సోమ్లా నాయక్ , రంగారెడ్డి జిల్లా మెప్మా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ అశోక్ , టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ లక్ష్మి,, జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి గీత, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు కురవాలని శివలింగానికి గంగార్పితం





**మర్పల్లి జూలై 16. ప్రజా దర్బార్**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామంలో వర్షాలు కురవాలని బుధవారం నాడు ఆ గ్రామం లోని సోమేశ్వరాలయంలోని శివలింగానికి గంగార్పితం ( జలాభిషేకం) చేశారు. గ్రామంలోని ప్రజలు ఊరేగింపుగా పురవీధుల గుండా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ సోమేశ్వరాలయానికి చేరుకొని శివలింగానికి గంగార్పితం చేశారు. వరుణదేవుడు ముఖం చాటేయటంతో వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎదగలేకపోతున్నాయని, వర్షాలు ఇప్పటికైనా కురిస్తే పంటలు ఎదుగుతాయని రైతులు చర్చించుకుంటున్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, జూలై - 16, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు,డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంతిరెడ్డి వెంకట రమణా రెడ్డి



NATIONAL HUMAN RIGHTS COMMITTEE

Recognized by Niti Aayog, New Delhi, Government of India Unique ID: TS/2022/0333556
Registered No. 129/2022 (Under Trust Act 1882)

NHRC

"STAND AND FIGHT TOGETHER FOR HUMAN RIGHTS
FIGHT AGAINST CORRUPTION, CRIME, VIOLENCE, BRING PROGRESS"

National Human Rights Commission, New Delhi - Pledge No. 2923935237. Central Vigilance Commission, New Delhi - Pledge No. 7252497383. Narcotics Control Bureau, New Delhi-Pledge No.4377669674. National Commission for Women, New Delhi - Pledge No. 5679328935. Cyber Smart, New Delhi - Pledge No. 3355792866. Ministry of Defense, New Delhi - Pledge No. 7729766969. Ministry of MSME Government of India (Udyam) Regd. No. TS-31-001497.

Ministry of Women & Child Development, New Delhi - Pledge No. 6923878836. Ministry of Youth Affairs & Sports, New Delhi - Pledge No. 4543763577. Ministry of Parliament Affairs, New Delhi - Pledge No. 8762947329. Ministry of Petroleum & Natural Gas, New Delhi - Pledge No.7645376869. Ministry of Earth Sciences, New Delhi - Pledge No. 3869459533. Ministry of Information Technology (Data Privacy), New Delhi -Pledge No. 6783487437.

DR MOHAMMAD YASEEN (ADVOCATE) - NATIONAL CHAIRMAN

BADDIPADIGA SRINIVAS REDDY (EX-ARMY) -STATE CHAIRMAN (T.G)

DATE- 14/ JULY /2025

APPOINTMENT LETTER
NALGONDA DIST

Sri Donthi Reddy Venkataramana Reddy, we are happy to let you know that the National Human Rights Committee (NHRC) has appointed you General Secretary of Nalgonda District.

"The NHRC's agenda is to expose corruption and irregularities within government and private organizations and to pursue legal action to prevent human rights violations. We expect you to work selflessly to advance the NHRC organization, adhering to its rules and regulations."


With Best Wishes....

Yours Truly....

Baddipadiga Srinivas Reddy (Ex-ARMY)
-State Chairman Telangana
Cell No - 9392367952
(srinivasreddybaddipadiga2@gmail.com)

NHRCNGO.COM
nationalhrcommittee@gmail.com
nhrc.committee.t.s@gamil.com

Head Office:D.No. 16-11-16/C/2/1, Moosaram Bagh, Hyderabad-500 001. Telangana State. Branch Office : D.No: 2-5-551, Near D Mart, Subedari, Hanamkonda-506001. Contact: 9989138678, 9392367952 Email: nationalhrcommittee@gmail.com & nhrc.committee.t.s@gmail.com



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**

జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్ మరియు రాష్ట్ర చైర్మన్ బద్ది బడిగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం నల్గొండ జిల్లా చైర్మన్ వట్టికూట్టి లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంతిరెడ్డి వెంకట రమణా రెడ్డి ని నియమించడం జరిగింది. వారికి ఇచ్చిన బాధ్యతను సంస్థ విధివిధానాల ప్రకారం సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. జిల్లా బాధ్యతలు నల్గొండ జిల్లా చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ తో దొంతి రెడ్డి వెంకటరమణా రెడ్డి కొన్ని బాధ్యతలను సంస్థ కోసం బాధ్యతగా పని చేస్తానని తెలిపారు.

# ఆరూర్ విద్యార్థి అఖిల్ రెడ్డి బాసర త్రిబుల్ ఐటికి ఎంపిక

**యాదాద్రి(జులై 16) వలిగొండ ప్రజాదర్భార్ న్యూస్:**

మండలంలోని అరూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బండారు అఖిల్ రెడ్డి 2025-26 వ సంవత్సరం కు ఇటీవల నిర్వహించిన బాసర త్రిబుల్ ఐటి కౌన్సిలింగ్ లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి బుధవారం తెలిపారు.ఈ సందర్భముగా పాఠశాల అధ్యాపక బృందం అఖిల్ రెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందించారు.



## మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి

### కొడుకు చనిపోయాడని మనస్థాపనతో క్రిమిసంహారక మందు తాగి తండ్రి మృతి



**ముత్తారం,జులై16(ప్రజాదర్బార్)**

ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం(కాసర్లగడ్డకు)చెందిన మారం రాజిరెడ్డి (57) పురుగుల మందు తాగి మృతి చెందాడు.ముత్తారం ఎస్సై గోపతి నరేష్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం క్రితం మారం రాజిరెడ్డి కొడుకు రమేష్ రెడ్డి క్రిమిసంహారక మందు తాగి చనిపోవటంతో పెళ్లి ఈడుకు వచ్చిన కొడుకు చనిపోయాడని రోజు కుటుంబ సభ్యులకు చెప్పుకుంటూ బాధపడుతూ ఉండేవాడని రాజిరెడ్డి భార్య పద్మ తెలిపింది.మంగళవారం రాజిరెడ్డి భార్య మారం పద్మ కూలీ పనికి వెళ్ళగా రాజిరెడ్డి ఇంటి దగ్గరే ఉండి ఏదో పురుగుల మందు తాగి కింద పడుకొని ఉన్నాడు.కూలి పనికి వెళ్లి వచ్చిన పద్మ ఎందుకు కింద పడుకున్నావు అని రాజిరెడ్డిని అడగగా మందు తాగాను అని చెప్పటంతో వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉంది అని చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 6:00గంటల సమయంలో చనిపోయినట్టు డాక్టర్లు నిర్ధారించారు.నా భర్త నా కొడుకు మీద బెంగతోనే చనిపోయాడని నా భర్త మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదు అని భార్య మారం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులు తాగునీటి కోసం రోడ్డుపై బైఠాయింపు



**హుజూర్నగర్ జూలై 16 ప్రజా దర్బార్**

మేళ్లచెరువు మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ యందు ట్రైబల్ హెల్పర్ రేసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. గత రెండు రోజులుగా హాస్టల్లో మంచినీరు రావటం లేదని ప్రిన్సిపాల్ చెప్పిన పట్టించుకోవటం లేదని విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. గంటలకు కొద్ది ట్రాఫిక్ జామ్ కాగా పోలీసులు అక్కడ చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి అక్కడనుండి పంపించారు.

## శ్రీ ఆది మల్లికార్జున స్వామి వార్షికోత్సవాలు వేడుకలు ప్రారంభం

### ఆలయ కమిటీ చైర్మన్ అమ్ము వినోద్ కుమార్




**ముత్తారం,జులై16(ప్రజాదర్బార్)**

ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ శివారులో మల్లన్న గుట్టలో వెలిసిన శ్రీ ఆది మల్లికార్జున స్వామి వార్షికోత్సవాలు బుధవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభించామని ఆలయ కమిటీ చైర్మన్ అమ్ము వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం నుండి ఆదివారం వరకు ఈ వార్షికోత్సవాలు జరుగుతాయని అన్నారు.దీనిలో భాగంగా బుధవారం పాలు,పంచామృతాలతో మహాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు.పోచమ్మ,గ్రామ దేవత,అంజన్న స్వామి,బీరప్ప స్వామి,అది మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు.ఇకముందు జరగబోయే స్వామి వారి వార్షికోత్సవాలకు కూడా అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు చుట్టూ ఉన్న పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# అర్హులైన పేదలందరికీ ఇంద్రమ్మ ఇల్లు బే షరతుగా కేటాయించాలి

### - సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు

### - కొల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్





**జూలై 16 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి... కొల్లాపూర్...న్యూస్...1**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొల్లాపూర్ పట్టణ 12వ మహాసభలు కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించడం నిర్వహించారు ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ . పాల్గొని మహాసభలను ప్రారంభించడం జరిగింది అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇంద్రమ్మ ఇల్లు పథకం పేరుతో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఐదు లక్షలు నగదుతో సాయం చేస్తామని చెప్పినా ఎన్నికల వాగ్దానాన్ని 100 శాతం అమలు చేయాలని ఫయాజ్ డిమాండ్ చేశారు రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు చాలా కుటుంబాలు పేరుకే సొంతిల్లు గానీ ఒకే గది తో కూడిన ఇండ్లతో చాలీచాలని సౌకర్యాలతో దశాబ్దాలుగా పేద మధ్య తరగతి ప్రజలు కాలం వెలదీస్తున్నారని కొడుకు కోడలు కూతురు అల్లుళ్ళు ఇలా ఎవరు వచ్చినా ఎవరు ఉన్నా వాళ్ళు ఎదుర్కొనే కష్టం వర్ణాతితం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను కేటాయించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో వారిపై ఒత్తిడి లేదా ఉద్యమాలు చేస్తూనే ఉంటామని ఆయన వివరించారు ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులైన వారికి పెన్షన్లు కొత్త రేషన్ కార్డులు మహిళలకు 2,500 చొప్పున ఇస్తామన్న మహాలక్ష్మి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఉద్యోగం లేని చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం తో మా పార్టీ సిపిఐ రాజకీయ అవగాహన పొత్తుతో సాగుతుందని అయినా ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో మేము రాజీ పడేది లేదని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు చాలా గ్రామాల్లో రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని రైతు భరోసా రైతులందరికీ ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకపక్క ప్రపంచంలోనే లార్జెస్ట్ ఎకనామిక్ మనది అంటూ గొప్పలు చెప్పుకుంటూ మరోపక్క దేశంలో తినడానికి తిండి లేని 80 కోట్ల మంది ఉన్నారని వారికి ఉచిత ఆహారాన్ని ఇస్తున్నారని వారే చెప్తున్నారు వారి ప్రకటనలో వారికి స్వస్థత లేదు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు ప్రతి పేదవాడికి వాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి దేశంలో పేదరికం రూపుమాపం చేస్తామన్నారు దీనికి మూడు నెలల సమయం చాలా అన్నారు కానీ 12 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి 15 పైసలు కూడా ఏ పేదవాడి అకౌంట్లో నరేంద్ర మోడీ బిజెపి సర్కారీ వేయలేదు పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే దేశంలో తీవ్రవాదుల దాడులు ప్రమాదాలు విమానా ప్రమాదాలు తొక్కిసలాటలు ఇలా అనేక రకాలుగా ప్రజలు నృత్యువాత పడుతూ తీవ్ర ఇబ్బందులు ఫాలో అవుతుంటే కేంద్రంలోని మోడీ సర్కార్ కులం మతం ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి ప్రభుత్వ కాలాన్ని గడిపేస్తున్నటువంటి దీనస్థితి నేడు దేశంలో కనపడుతుంది ఇలాంటి తరుణంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో పురుడు పోసుకొని 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నా ఈ దశలో సిపిఐ మహాసభల ప్రక్రియ మొదలవడం జరిగింది గడిచిన 100 సంవత్సరాలలో దేశ స్వతంత్ర ఉద్యమం తో పాటు అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజకు ప్రజలకు కావాల్సిన వనరులను ఏర్పాటు చేయడంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు ఓట్లు సీట్లు ఆశించకుండా కేవలం పీడిత ప్రజల అభ్యున్నతి కోసం పోరాడుతున్న ఎర్రజెండా సిపిఐ నిత్యం ప్రజల్లో బ్రతికి ఉంటుందని దేనికి అధికారం తో సంబంధం లేదని ఫయాజ్ తెలిపారు నాగర్కర్నూల్ జిల్లా అను పారిశ్రామిక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో లభించే ముడి సరుకుల ద్వారా పరిశ్రమలు నిర్మించాలని ఈ పట్టణ 12వ మహాసభ డిమాండ్ చేస్తుందన్నారు ఆగస్టు ఒకటి రెండు తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ నాగర్కర్నూల్ జిల్లా మూడవ మహాసభకు కొల్లాపూర్ పట్టణం నుండి ఈ నియోజకవర్గంలో నుండి వేలాది ప్రజలు ఒకటవ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు నిత్యం ప్రజలతో పాటు ఉండే వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిపిఐ పార్టీని కొల్లాపూర్ పట్టణంలో సకల వర్గాల ప్రజలందరూ ఆదరించి ఒక బలమైన రాజకీయ శక్తిగా దీని తీర్చిదిద్దాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ మహాసభలో ఎండి ఖాజా మైనద్దీన్ అధ్యక్షత వహించగా సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండీ యూసుఫ్ మండల కార్యవర్గ సభ్యులు జంగం శివుడు పట్టణ సహాయ కార్యదర్శి ఈ రమణ నాయకులు బీజ శివశంకర్ ఎండి ఖాదర్ ఎస్ఎండి ఖాదర్బాషా కలమంద శంకర్ సి శేఖర్ ఇటుకల కురుమయ్య నారాయణ మహమ్మద్ అలీ దామోదర్ ఎండి మజార్ శివ చరణ్ మహేశ్వరి అక్కమ్మ ఎండి మహమూద్ పెద్ద సంఖ్యలో మహాసభలో ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో,వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, కస్తూరి భా గాంధీ విద్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**కుల్కచర్ల,జులై 15(పరిగి, ప్రజాదర్బార్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో,వసతి గృహాలలో చదివే విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాల కల్పించడం జరిగిందని,విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిక్ జైన్ తరగతి గదులను, డార్మెంటరీ,వాష్ రూములను,వంట గదులను పరిశీలించి బియ్యం నాణ్యతను పరిశీలించారు.తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. తరగతి గదులలో చదువుచున్న విద్యార్థిని,విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి చదివించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా,మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా, బుక్స్,యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తు లను ఆన్ లైన్ లో





చూపించాలని,పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా తీసుకోవాలని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటేనే తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు,భవిష్యత్ బాగుంటుందని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు చెక్ చేసి పంపించారు, సక్సెషన్, మ్యూటియేషన్, డి ఎస్ పెండింగ్ ఎన్ని పూర్తి చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు టార్గెట్ ప్రకారం దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో హబీబ్ అహ్మద్,తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి,ఎంపిడిఓ రామకృష్ణ నాయక్,ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాసంస్థలలో ఘనంగా బోనాల పండగ



**ప్రజాదర్బార్,కరీంనగర్:**
కరీంనగర్,మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల యందు బోనాల పండగను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ఆవరణాన్ని రంగ వల్లులతో, పూలతో, అందంగా అలంకరించారు. విద్యార్థులు బోనానికి కుండలను ఇంటివద్దనే అందంగా అలంకరించుకొని పాఠశాలకు విచ్చేసారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ,డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి. పోచమ్మ తల్లికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూజను ఆరంభించారు పూజా కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న నాగరికతా సమాజంలో పిల్లల్లో ఆధ్యాత్మికతను,భక్తి భావాన్ని పెంపొందించడానికి, ఇలాంటి పండుగలు దోహదపడుతాయని, పంచ భూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సాంప్రదాయము వెనుక దాగివున్న శాస్త్రీయ విషయాలను గురించి విద్యార్థులకు వివరించారు.
ఈ వేడుకలో మహిళా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బోనాలు ఎత్తుకొని సందడిచేసారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి,డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి ,ఉపాధ్యాయ బృంధం, విద్యార్థులు ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కేసు విచారణలో జాప్యం చేస్తే ఊరుకోం..

**రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రవీణ్ కుమార్**



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (17జులై )**
:ఇటీవల కృష్ణ అనే వ్యక్తి వేధింపుల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న పెంచికల్ పేట మండలం,అగర్ గూడకు చెందిన రాజశేఖర్ కుటుంబాన్ని బుధవారం రోజు బి ఆర్ఎస్ నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. వ్యక్తి మరణించి సుమారు నెల రోజులు అవుతున్నా,కేసులో పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు. నిందితుడు బెయిల్ మీద బయటకి వచ్చాడని,సాక్షులను బెదిరింపులకు గురిచేసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు విచారణలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటివరకు సాక్షుల వాంగ్మూలం సేకరించలేదని ఆరోపించారు. కేసులో కీలకమైన ఆధారాలు, సాక్షులు, రాజశేఖర్ మరణ వాంగ్మూలం ఉన్నా, కేసులో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు.అదే విధంగా రాజశేఖర్ ఆత్మహత్యకు కారణం కృష్ణ తో పాటు ఆయన సతీమణి పాత్ర కూడా ఉందని బాధితులు ఆరోపిస్తున్నా అధికారులు ఎందుకు ఆమెపై కేసు పెట్టడం లేదని నిలదీశారు.రాజశేఖర్ కుటుంబం చాలా పేదరికంలో ఉందని రెక్కాడితే డొక్కాడని కుటుంబమని, రాజశేఖర్ తల్లి ఒంటరిగా జీవిస్తున్నారని ఆ పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ విడిచిపెట్టదని తెలిపారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామి ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు షరీఫ్, బాబాజీ, దేవాజీ, నవీన్,అనూప్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను

# అందజేసిన బిజెపి నాయకులు



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (17జులై ):**
పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన దుర్గం సిద్దు కి 60000 మరియు చెడ్వాయి గ్రామానికి చెందిన గోబీరే స్వప్న కు 15000 సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును బిజెపి మండల అధ్యక్షులు కుకుడే రాజేష్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా అందజేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు ఈ చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కుకిడే రాజేశ్వర్, డోకే బాపూజీ,దుర్గం శోభన్,ఒండ్రే సంతోష్,బోయిరే నానయ్య, సాయిరె శ్రీనివాస్, సద్గరి పోషన్న,కదాంబ శ్రీనివాస్, సాయిరె కిరణ్, బండ సాయి కుమార్, గోబీరె రమేష్ చెక్కును ఇవ్వడం జరిగింది



## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖసహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**
వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి ఔషధ నిల్వల గదిని పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు, సిబ్బందికి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణులు సకాలంలో అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై గర్భిణులకు వివరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని లింబుగూడ పి. వి. టి. జి. గ్రామంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, కంప్యూటర్ తరగతిగది, పంచాయతీ కార్యదర్శి గదిని పరిశీలించారు. వెబ్ సైట్ ద్వారా ఖాన్ ఆన్లైన్ తరగతులను విద్యార్థులతో కలిసి వీక్షించారు. గ్రామాలలో బహుళార్థక ప్రయోజన కేంద్రాలు సంతృప్తికరంగా ఉన్నాయని, ఈ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి అధికారులతో కలిసి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో టైగర్ రిజర్వును

# రద్దు చేయాలనీ వినతి పత్రం



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (17జులై ):**
కొమురం భీం జిల్లాలో టైగర్ రిజర్వు ను రద్దు చేయాలనీ రాజ్ గోండు సేవ సమితి నాయుకులు కేంద్ర మంత్రి శ్రీహర్శ మాలోత్ర కార్పొరేషన్ రోడ్డుల శాఖ మంత్రి కి బుధవారం రోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడం అర్జు జాతీయ ఉపాధ్యక్షులు గొండ్వానా గోండు మహాసభః, పెందోర్ సుధాకర్ మంగం విషంరావ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్సులు, రాజ్ గోండు సేవ సమితి పార్చాకి కేశవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆత్రం లింగరావు జిల్లా ఉపాధ్యక్షులు, కూడమేత మారుతీ జిల్లా కోశాధికారి, తుంరం సందీప్ డివిజన్ ప్రధాన కార్యదర్శి,బావునే బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాలపై

# అవగాహన కలిగి ఉండాలి

**సీఐ రజిత రెడ్డి**




**హుజూర్‌నగర్ జూలై 16 ప్రజా దర్బార్**
మేళ్లచెరువు మండల పరిధిలోని టీ డబ్ల్యూ జె ఆర్ ఎస్ స్కూల్ నందు బుధవారం పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులుకు డ్రగ్స్, మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తతో ఉండాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ మాదకద్రవ్యాలు సేవించిన, అమ్మినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఎస్సై పి పరమేష్. ప్రిన్సిపల్. ఆర్ సి ఓ విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం జీవితంలో

# ఒక భూతం నాటక ప్రదర్శన

**ఆఫీసర్ డా.జి. విద్య**






**పెద్దమందడి వనపర్తి జూలై 16 (ప్రజా దర్బార్)**
పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్-1) లో ఆరవ రోజు ఉద్యాన కళాశాల యన్.యస్.యస్ ఆఫీసర్ డా.జి. విద్య అధ్వర్యంలో మద్దిగట్ల గ్రామపంచాయతీ ఆవరణలో మద్యం ఒక మత్తు అది జీవితాన్ని చిత్తు చేస్తుంది మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ఒక డ్రామా ప్రదర్శించారు. గ్రామంలో ఈ మధ్య కాలం నందు మద్యం తాగి భర్తను చంపిన భార్య ఆ కుటుంబం బాధలను కూడా తెలుసుకొని కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యపానం వలన సమాజంలో గౌరవాన్ని మరియు భవిష్యత్ ను కోల్పోతాము అని యన్.యస్.యస్ ఆఫీసర్ డా. జి. విద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 26 మంది హారికల్చర్ విద్యార్థులు పంచాయతీ కార్యదర్శి సురేష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (17జులై ):**
పెంచికల్ పేట్ మండలం గుంట్లపేట గ్రామానికి చెందిన బండి మహేష్ సోదరుడు బండి శ్రీను భార్య కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో మృతి చెందగ బుధవారం రోజు దినకర్మ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కోనేరు వంశీ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో బండి చలం, రమేష్, బండి మహేష్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సంక్షేమమే

# యుటిఎఫ్ ఎజెండా




**చిట్యాల జులై 16 (ప్రజాదర్బార్)**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ వెంకటేష్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాదారు. పోరాడితే పోయేదేమీ లేదు కలిసికట్టుగా ఉంటేనే ప్రభుత్వానికి ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైనా పెండింగ్ డిఏలు, పిఆర్సి,జిహెచ్ఎం ప్రమోషన్లు, బదిలీలు,సిపిఎస్ రద్దు మొదలగు సమస్యలను బలంగా వినిపించగలమని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, మండల అధ్యక్ష కార్యదర్శులు ఏశమల్ల నాగయ్య, గడిగోజు సతీష్, జానకి, రామలింగయ్య, రఘు, చంద్రశేఖర్, రామ్మోహన్,డా.పద్మ, మండల కార్యవర్గం,యుటిఎఫ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**మహబూబ్‌నగర్. జూలై16(ప్రజాదర్బార్):**

తెలంగాణ రాష్ట్ర పండుగలలో బోనాల పండుగ ప్రసిద్ధి మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని బుధవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు వారి వారి ఇండ్లలో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు, పిండి వంటలు ,కోడిపుంజు లతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు, గ్రామంలో ఆడపడుచులు ప్రత్యేక అలంకరణతో పాటు బోనం నుదుటి పైన పెట్టుకొని అమ్మవారి చుట్టూ ప్రదర్శనలు చేస్తూ కానుకలు సమర్పించారు. అనంతరం భజనలతో డీజే పాటలతో దాండియా ఆడుతూ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో హనుమాన్ యువజన సంఘం, చత్రపతి శివాజీ యోజన సంఘం. యువజన సంఘ సభ్యులు ఘనంగా పండుగ నిర్వహించారు.

### శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

# స్టేట్ లెవెల్‌లో ద్వితీయ బహుమతులు

**మహబూబ్‌నగర్. జూలై16(ప్రజాదర్బార్):**

మహబూబ్ నగర్ పట్టణంలోని (శ్రీ చైతన్య) పాఠశాల -2 టెక్నో కరికులం బి.ఎస్.ఎన్.ఎల్ భవన్ శ్రీ చైతన్య స్కూల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ 2024-2025లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ గ్రూపులుగా విభజించి అంతరిక్షం పై అవగాహన్ కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ అమెరికాలో గల నాసా సంస్థానానికి పంపించడం జరిగింది. దీనిలో భాగం. జీరో జి ఫార్మర్స్ ప్రాజెక్ట్ చేసి రాష్ట్రస్థాయి లో రెండవ బహుమతి గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులు గెలుపొందిన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థుల్లో ఉన్న సుజనాత్మకతను పెంపొందించడంలో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ముందుంటుందన్నారు. ఇందులో భాగంగా ఏ .జి.ఎం. భాస్కర్రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘుబాబు, ప్రిన్సిపాల్ శ్రీధర్ అకాడమిక్ డీన్ మహేష్, అకాడమిక్ సి.ఇంచార్జ్ నౌషిన్, నాసా ఇంచార్జ్ షాహీన్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గోన్నారు.

### అక్రమ ఇసుక

# రవాణాపై ఉక్కుపాదం

**ఏడుగురు అరెస్ట్, ఏడు ట్రాక్టర్లు సీజ్**

**వరంగల్ క్రైమ్, జూలై 16(ప్రజాధర్బార్):**

వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి వాగు నుండి వరంగల్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు గురువారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఇంతే జార్ గంజ్ పోలీసులు వెల్లడించారు.

ఇంతే జార్ గంజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున వరంగల్ దేశాయిపేట రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న కోటగిరి శోభన్, రసూరి రాజ్‌కుమార్, కమాండ్ల లింగయ్య, ఎండి కరీం పాషా, బైరి రాజు (కాట్రియాల గ్రామం), ఎండి యాకూబ్ (చంద్రగూడెం), మరియు పిల్లి రవికుమార్ (జమాండ్ల పెల్లి) లను పట్టుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**గంజాయి విక్రయదారుడు అరెస్ట్:**

**170 గ్రాముల గంజాయి, బైక్ స్వాధీనం**

వరంగల్, జూలై 16: గంజాయి విక్రయానికి యత్నిస్తున్న ఓ యువకుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి 170 గ్రాముల ఎండు గంజాయి, ఓ స్ప్లెండర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో కాశిబుగ్గ జంక్షన్ సమీపంలో వలుపుదాసు ప్రీతం (25), తండ్రి సురేష్, పద్మశాలి కులం, వృత్తి విద్యార్థి, నివాసం ఎల్బీనగర్, వరంగల్ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

తనిఖీ చేయగా, అతడి వద్ద గంజాయి లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేస్తున్నారు.

**CEIR పోర్టల్ విజయవంతం: పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్లు**

ఇంటెజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్లను %జజు×= (జవత్‌త్ఝశ్రీ జునబఱజూఎవత్ ×సవత్‌త్ఎ =వస్త్రఱర్‌వతీ%) పోర్టల్‌ను ఉపయోగించి పోలీసులు విజయవంతంగా ట్రాక్ చేసి వాటిని సంబంధిత వ్యక్తులకు తిరిగి అప్పగించారు.

ఇంటెజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం ఏ షుకూర్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై రవి కిరణ్‌లు ఈ సెల్ ఫోన్లను గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు.

ఈ సందర్భంగా సెల్ ఫోన్లను ట్రాక్ చేసి దొరకబట్టిన ఆన్‌లైన్ రైటర్ సందీప్ మరియు క్రైమ్ కానిస్టేబుల్ దీపక్‌లను ఇన్‌స్పెక్టర్ షుకూర్ అభినందించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజల ఆస్తులను కాపాడటంలో పోలీసుల కృషి ప్రశంసనీయం.

# సీతారామ ప్రాజెక్ట్ నీరు అందించాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నేత సంజీవ్ నాయక్**

**ఇల్లందు, జూలై16( ప్రజా దర్బార్):**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసి తమ ఆస్తులను పెంచుకోవడం కోసమే 420 హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచారని బిఆర్ఎస్ రాష్ట్ర నేత భూక్యా సంజీవ్ నాయక్ అన్నారు. బుధవారం గోవింద్ సెంటర్ లోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఆంధ్రకు మళ్లించేటందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు సరైనవి కావని మండిపడ్డారు. నీటి ప్రాజెక్టుల గురించి పూర్తిస్థాయిలో తెలియక రీడిజైన్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ముగ్గురు మంత్రులు వాళ్ల ఆస్తులు కూడా పెట్టుకోవడం కోసమే హామీలు ఇచ్చిన విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇటీవల కాంగ్రెస్ నేతలు కెసిఆర్ శవయాత్ర చేశారని, చేయాల్సింది కేసీఆర్ శవయాత్ర కాదని, కాంగ్రెస్ మంత్రులవి చేయాలని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు సీతారామ నీళ్ళు వచ్చేటందుకు పోరాటాలు చేస్తామని, ఎన్ని నిర్బంధాలు ఎదురైన ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని, నిధులు నియామకాలు నీళ్ల తెలంగాణ ప్రజలకే దక్కలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏ విధంగా ఉందో ప్రజలకి తెలిసిందని ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగర వెయ్యడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ నబీ, టేకులపల్లి మండల ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, బండారి శ్రీను, వసంత్ కుమార్, యాకూబ్, ఉపేందర్, లలిత్ పాసి, రాజేష్,చిన్నారి, యాకయ్య, మహేష్, ఇమ్రాన్, శ్రీను, రఫీ, వీరు, కృష్ణ, శ్యామ్, జయరాజు, మాజీ సర్పంచ్ జోగలక్ష్మణ్, మంగ్య, సాయికుమార్, రమేష్, గోపి, మహేష్, మనోహర్లాల్, రవి భాగ్యలక్ష్మి, మౌనిక, మదార్బి, నారాయణమ్మ, మల్చూర్, నరేష్, సుభాష్, శివ ప్రసాద్, జరుపుల లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### సహకార సంఘం కర్షక మిత్రలో

# రైతులకు రుణాల పంపిణీ

**కే మురళీధర్ రెడ్డి**

**ఘనపూర్ వనపర్తి జూలై 16 (ప్రజా దర్బార్)**

ఘణపురం మండల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనమోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఘణపురం ద్వారా కర్షక మిత్ర టర్మ్ లోన్స్ రైతన్నలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కర్షకులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే,డి సి సి బి చైర్మన్ ఎం విష్ణు వర్ధన్ రెడ్డి చోరువ తో మంజూరు అయిన కర్షక మిత్ర టర్మ్ లోన్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అధ్యక్షులు శ్రీ కేసిరెడ్డి మురళిధర్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా 80,00,000/- లక్షల రూపాయలను లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయిచరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ మెంబర్ మూడవత్ రవి నాయక్, కృష్ణయ్య, రాములు, మరియు మండల నాయకులు డి.విజయ్ కుమార్, క్యామ వెంకటయ్య, జి. వెంకటేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ఆగారం ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, కె.సతీష్, ఎస్.వి.రమేష్, సహకార సంఘ సిబ్బంది, రైతులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం

# పొందుర్తి వద్ద RTA తనిఖీ కేంద్రంపై ACB దాడులు

**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జులై 16**

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం పొందుర్తి వద్ద ఉన్న RTA చెక్ పాయింట్ వద్ద ACB అధికారులు 16-07-2025న ఉదయం 0900 గంటలకు ఆశ్చర్యకరమైన తనిఖీ నిర్వహించారు. ఈ సోదాల సమయంలో, %ూవీఎ×% శ్రీ సామ్ రిచర్డ్‌సన్ వద్ద నుండి లెక్కల్లో చూపని 16,000/- మొత్తాన్ని, ప్రైవేట్ ఏజెంట్ శ్రీ జి. శివ కుమార్ వద్ద నుండి ?9,000/- మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో 4,000/- మొత్తాన్ని ఆఫీస్ ఫైల్ ఫోల్డర్‌లో దాచి ఉంచినట్లు గుర్తించారు. అంతేకాకుండా, %=ూా% చెక్‌పాయింట్‌కు వచ్చే బహుళ డ్రైవర్లు ప్రయాణాన్ని సురక్షితంగా ఉంచడానికి క్రమం తప్పకుండా నగదు చెల్లింపులు అందిస్తున్నట్లు గమనించబడింది, ఇది చాలా కాలంగా మరియు వ్యవస్థీకృత దోపిడీ వ్యవస్థ ఉనికిని సూచిస్తుంది.





ధృవీకరణ తర్వాత, తనిఖీ సమయంలో చెక్‌పాయింట్ వద్ద 23,000/- రూపాయలను స్వాధీనం చేసుకున్నారు, చర్యలు ముందుకు సాగుతున్న కొద్దీ మరింత జమ అయ్యే అవకాశం ఉంది. అందువల్ల లెక్కల్లో చూపని52,000/- మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. చెక్‌పాయింట్ కార్యకలాపాలకు సహాయం చేయడానికి RTA అధికారులు ఐదుగురు అనధికార ప్రైవేట్ వ్యక్తులను నియమించుకున్నారని, వారిలో నలుగురు సైట్‌లోనే ఉన్నట్లు కూడా గమనించ బడింది. అధికారులు ఉద్దేశపూర్వకంగా తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఏజెంట్లు వాహనాలను ఆపడానికి మరియు డ్రైవర్లు మరియు వాహన యజమానుల నుండి అక్రమ చెల్లింపులు వసూలు చేయడానికి అనుమతిస్తున్నారని గమనించారు. సంబంధిత వారిపై అవసరమైన చర్యలను సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి వివరణాత్మక నివేదిక పంపబడుతుంది. ఫోన్ నంబర్ 1064 కు కాల్ చేయండి (టోల్ ఫ్రీ నంబర్) ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భం లో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ACB యొక్క టోల్ ఫ్రీ నంబర్‌ను అంటే 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు. ACB, తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లు, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ACB), X/గతంలో ట్విట్టర్ (ఏTelangana ACB) ద్వారా కూడా సంప్రదించవచ్చు, ఫిర్యాదు/బాధితుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

**అవినీతి నిరోధక శాఖ,**
**టి.జి., హైదరాబాద్**

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి**
**యం రాజకమలాకర్ రెడ్డి**

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (17జులై ):**

ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాల, ఎల్లూరులో టిఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి యం రాజకమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం నిర్వహిస్తున్నామని, ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు వ ూ ర్గ ద ర్శ కా ల న ు సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యూటిఎఫ్ నాయకులు కే సాయికుమార్ గౌడ్,నల్గొండ అనిల్ కుమార్, బండి మల్లన్న గౌడ్, ఆర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




టీఎస్ యుటిఎఫ్ పెంచికలపేట్ మండల నూతన కమిటీ అధ్యక్షునిగా కే సాయికుమార్ గౌడ్,ఉపాధ్యక్షులుగా నికాడి కిషోర్,మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్ కవిత, ప్రధాన కార్యదర్శిగా-నల్గొండ అనిల్ కుమార్, కోశాధికారిగా- బండి మల్లన్న గౌడ్,కార్యదర్శులుగా, ఎస్ కే అబుత్సల, ఆర్ తిరుపతి, వి సమతా కుమారి, ఎన్ శ్రీధర్, వి సమతా కుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి తెలియజేశారు.

# ప్రజలకు పారదర్శక న్యాయం - పోలీసుల ప్రథమ కర్తవ్యం

**సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**కాజీపేట పోలీస్, ట్రాఫిక్ స్టేషన్లలో కమిషనర్ వార్షిక తనిఖీలు**



**వరంగల్ క్రైమ్, జూలై 16 (ప్రజాధర్బార్):** "ప్రజలకు పారదర్శకంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం" అని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి పూర్తి పారదర్శకతతో, త్వరితగతిన న్యాయం జరగాలని ఆయన సూచించారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌తో పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కూడా ఆయన సందర్శించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**కాజీపేట పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు:**

తనిఖీ నిమిత్తం కాజీపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌కు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం, సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**విభాగాల పనితీరు, రికార్డుల పరిశీలన:**



ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్) విభాగాల పనితీరును స్వయంగా పరిశీలించారు. సంబంధిత పోలీస్ సిబ్బందిని వాటి కార్యకలాపాల గురించి,



సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కీలక రికార్డులు, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టు కేసుల వివరాలు, అలాగే ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని పోలీస్ కమిషనర్ నిశితంగా తనిఖీ చేశారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన ఛార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అంతేకాకుండా, స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ (నోన్ డెప్రెడేటర్స్), డీసీ (డ్రెడెడ్ క్రిమినల్స్)ల జాబితాలను, మిస్సింగ్ కేసులు, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించి, వాటి నియంత్రణకు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీలు:**

ఈ పర్యటనలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రికార్డులను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను, వాటి నిర్వహణను ఆకస్మికంగా పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బంది పనితీరు, ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించే విధానాలపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియమాలను పటిష్ఠంగా అమలు చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

**ప్రజలకు విశ్వాసం పెంపొందించాలి:**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. "ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, విశ్వాసం పెంపొందించాలంటే, ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తించాలి. ప్రజల సమస్యలకు తక్షణమే స్పందించి, వారి ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా ఆలకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించడం ద్వారానే ప్రజల మన్ననలు పొందగలం" అని ఉద్ఘాటించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్, లవణ్‌కుమార్, శివలతో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# దళిత బంధు సాధన సమితికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్**

**ములుగు, జులై 16(ప్రజాదర్బార్):** తెలంగాణలో గత 16 నెలలుగా రెండో విడత దళిత బంధు నిధుల సాధన కోసం దళిత బంధు సాధన సమితి చేస్తున్న పోరాటం ప్రశంసనీయమైనదని బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. గతంలో కేటీఆర్ కు దళిత బంధు ఉద్యమానికి మద్దతు తెలవాలని రాష్ట్ర కమిటీ తరఫున కోరగానే బుధవారం కేటీఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ద్వారా దళిత బంధు సాధన సమితిలో నాయకులకు సమాచారం అందించగానే కోగిల మహేష్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా గత 16 నెలలుగా చేపట్టిన కార్యక్రమాలను కేటీఆర్ కు కోగిల మహేష్ రాష్ట్ర నాయకుడు వివరించారు. ఈ సందర్భంగా



కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి దళితులను మోసం చేసిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ప్రభావం చూపుతోందని తెలిసినా కూడా ప్రతి దళిత కుటుంబానికి న్యాయం జరగాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి దళిత బిడ్డ ఆత్మగౌరవంగా బతకాలని 10 లక్షల రూపాయలతో దళిత బంధు పథకాన్ని రూపొందిస్తే వాటిని తుంగలో తొక్కుతూ మేము అధికారంలోకి వస్తే అంబేద్కర్ 12 లక్షల రూపాయలు పథకం ద్వారా అందిస్తామని చెప్పి ఇంతవరకు పాత దళిత బంధు నిధులు ఇవ్వకుండా అలాగే వారి మేనిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ పథకం చూసి లేకుండా ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని కేటీఆర్ అన్నారు.

త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిక్లరేషన్ పేరుతో చేవెళ్ల సభలో ప్రవేశపెట్టిన ప్రతి అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తీరును ప్రజల్లో ఎండగట్టాలని దానికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు పూర్తిగా దళిత బంధు సాధన సమితి నాయకులకు ఉంటుందని తెలిపారు. ఇందుకోసం రెండో విడత బంధు బాధితులు, దళితులందరితో కలిపి త్వరలోనే ఇందిరాపార్కు దగ్గర ధర్నా చేపడతామని కేటీఆర్ దళిత బంధు సాధన సమితి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత బంధు నిధుల సాధన ఉద్యమానికి పూర్తి మద్దతు తెలిపిన కేటీఆర్ కు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్ట మధు, కోరుకంటి చందర్ లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్ రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ రాష్ట్ర సలహాదారు దివిటి బాల నర్సు రాష్ట్ర నాయకులు అన్వేష్ మంథని డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దల శంకర్, నల్గొండ జిల్లా నాయకులు బడుగుల శంకర్, నందిపాటి గురవయ్య, బచ్చలకూరి సైదులు, జగిత్యాల జిల్లా నాయకులు తీట్ల శంకర్, ములుగు జిల్లా నాయకులు ఆరెందుల కుమార్, విద్యా సాగర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తు సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**చండూరు ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**నల్లగొండ జులై 16 (ప్రజాదర్బార్)** రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తుల పై వెంటనే విచారణ చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ చండూరు ఆర్డీవో శ్రీదేవికి సూచించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ మాట్లాడారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక దరఖాస్తులను పరిశీలించారు. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు భూభారతి దరఖాస్తులను కేటగిరి వారిగా విభజించుకొని త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి తగు సూచనలు చేశారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులన్నిటి పై తక్షణమే తగు విచారణ చేయించి పరిష్కారించాలన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.



# ఆలయ అభివృద్ధికి భూదాన యజ్ఞంలో పాల్గొనండి

**అల్వాల్, జులై 16 (ప్రజాదర్బార్) :** ఆలయ అభివృద్ధికి సహకరించండి, భూదాన యజ్ఞంలో అన్నదాన కార్యక్రమంలో దాతలుగా చేరండని మరకత శ్రీ లక్ష్మీ గణపతి వ్యవస్థాపకులు, నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. బుధవారం అల్వాల్ పట్టణ పరిధి కానాజిగూడలో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవాలయంలో స్వామివారికి 32 ఔషధీకృత ద్రవ్యాలతో హోమం, స్వామివారికి ప్రత్యేక పూజలు, దర్బారు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం దేవాలయం పక్కన ఉన్న స్థలం తీసుకోవడం జరిగిందని, భూదానంలో కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుని పేర రూ 511 లు విరాళంగా ఇచ్చి, ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని



కోరారు. అదేవిధంగా ఆలయ ట్రస్టు ద్వారా ప్రతిరోజు ఆలయం వద్ద, సికింద్రాబాద్ చిలకలగూడ చౌరస్తా వద్ద, బంజారా హిల్స్ లోని బసవతారకం హాస్పిటల్ వద్ద అన్నార్తులకు అన్నదానం జరుగుతుందని, వస్తురూపేనా, నగదు కానీ విరాళంగా ఇచ్చి అన్నదాన కార్యక్రమంలో దాతలుగా పాల్గొనాలంటే ఆలయంలో సంప్రదించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ జె.సంపత్**



**ములుగు, జులై 16(ప్రజాదర్బార్):** ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ పరిసరాలను మున్సిపల్ కమిషనర్ జె సంపత్ ఆకస్మిక తనిఖీ చేసారు. మార్కెట్ యందు మాంసం వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పారవేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ మాసం విక్రయ దుకాణం సముదాయాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాంసం విక్రయ దారులతో మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మాంసం అమ్మాలని, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని అందువల్ల, విక్రయదారులు నిబంధనలు పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మాంసం విక్రయదారులను హెచ్చరించారు.

**ట్రిబుల్ ఐటీ ర్యాంకర్ వైష్ణవిని సన్మానించిన బిజెపి రాష్ట్ర**

# కార్యవర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ 16 జులై (ప్రజాదర్బార్):-** ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో మొగిలిగిద్ద పాండు ,శివలీల దంపతుల కుమార్తె వైష్ణవి ట్రిబుల్ ఐటిలో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కిషన్ నగర్ లోని వారి స్వగృహంలో వైష్ణవిని సన్మానించి అభినందించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆడపిల్ల చదువు అవనికి వెలుగు అని, ఆడపిల్లలు పట్టుదలతో, ఓపికతో చదివితే విజయం మీ బానిస అవుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలుగన్న భేటీ బచావో బేటి పడావో నినాదం వైష్ణవి లాంటి బాలికల్లో స్ఫూర్తిని నింపిందని అన్నారు. భవిష్యత్తులో వైష్ణవి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్ , మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, విట్యాల నర్సింలు, కావలి ఆంజనేయులుపాల్గొన్నారు.

**మండలానికి అదనపు**

# సర్వేయర్‌ను నియమించాలి



**యాదాద్రి(జులై 16)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్:** మండలానికి అదనంగా మరొక సర్వేయర్ ను నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ దశరథ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ మండలంలో 37 గ్రామాలలో ఉన్న రైతాంగం సర్వేయర్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి భూ సమస్యల పరిష్కారానికి ఒక్క సర్వేయర్ అందుబాటులో లేక తహశీల్దార్ కార్యాలయం చుట్టూ నెలలకొద్దీ తిరిగిన సమస్య పరిష్కారం కావడంలేదని వెంటనే జిల్లా అధికారులు,కలెక్టర్ స్పందించి అదనంగా మరొక సర్వేయర్ ను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందడి సత్తిరెడ్డి,కొండే కిష్టయ్య, మంగ బాలయ్య,కందగట్ల సాయి రెడ్డి,కంబాలపల్లి మల్లేశం,రైతులు నరసింహ, నాగయ్య,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలకు**

# ఉపాధ్యాయులను నియమించండి

**డీఈవోను కలిసిన అజిలాపూర్ గ్రామస్తులు**



**వెల్దండ జూలై 16 (ప్రజాదర్బార్:)** వెల్దండ మండల పరిధిలో అజిలా పూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఉపా ధ్యాయులను నియమించాలని గ్రామస్తులు బుధవారం డీఈఓ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. అజిలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ ఏడాది నుంచి 8వ తరగతి కి అప్ గ్రేడ్ చేయడం జరిగింద న్నారు. దీంతో విద్యాబోధన కోసం తెలుగు,ఇంగ్లీష్,సైన్స్,హిందీ సబ్జెక్టులకు టీచర్స్ లేకపోవడం తో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, వెంటనే నలుగురు ఉపాధ్యాయులను నియమిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మ న్ కేశమౌని పద్మ,గ్రామస్తులు సిద్ధగోని రమేష్ గౌడ్,కేశమౌని కృష్ణయ్య గౌడ్, కొప్పు కృష్ణయ్య, కుర్వార్ కుమార్,కొప్పుల రామస్వామి,కొప్పు ల యాదయ్య,వెంకటయ్య జంగయ్య తదిత రులు ఉన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
THURSDAY, 17 JULY 2025

## ధర్మారెడ్డిపల్లె కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**యాదాద్రి(జులై 16)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్:** మండలంలోని గోకారం చెరువు వద్ద గల ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగు నీరు అందించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని గోకారం వద్ద నీటిపారుదల శాఖ,విద్యుత్,రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును మాత్రమే నిర్మించారని,చిన్ననీటి కాల్వలను పట్టించుకోలేదని,నామమాత్రంగా నిధులు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్నారు తప్ప నిధులు విడుదల చేయలేదని అన్నారు.అనంతరం ధర్మారెడ్డిపల్లె కాల్వకు కొనసాగుతున్న కాలువ పనులను అధికారులతో రైతులతో కలిసి పరిశీలించారు.కాల్వ నిర్మాణంలో భూసేకరణ పనులు శరవేగంగా చేపట్టాలని,కాల్వ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్థి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు మనోహర్,కృష్ణారెడ్డి,రెవెన్యూ అధికారులు చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి,స్థానిక తహశీల్దార్ దశరథ,విద్యుత్ అధికారులు డీఈ మల్లికార్జున్,ఏ ఈ నర్సింహా నాయకులు భీమా నాయక్,నూతి రమేష్ రాజ్,చిట్టెడి జనార్దన్ రెడ్డి,పాశం సత్తిరెడ్డి,తుమ్మల యుగేందర్ రెడ్డి,బాతరాజు బాల్ నర్సింహా,చెరుకు శివయ్య,గూడూరు శ్రీధర్ రెడ్డి,బెలిద నాగేశ్వర్,బోళ్ల శ్రీనివాస్,ఉలిపే మల్లేశం,నోముల మల్లేశం,పలుసం సతీష్,గరిసె రవి,వంగాల అశోక్,ఎస్ కె రసూల్,బద్దం సంజీవరెడ్డి,కంకల కిష్టయ్య,బత్తిని లింగయ్య,సహదేవ,ఈతాప రాములు,కొత్త వెంకటేశం,పులిపలుపుల రాములు,సలిగంజి భిక్షపతి,కాసుల వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టరేట్ ముందు నిరసన, నిద్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..!

**యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.**

**ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా.**



**జూలూరుపాడు(ప్రజాదర్బార్) జులై 16:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నేడు కలెక్టరేట్ ముందు నిరసన, నిద్ర కార్యక్రమాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా విజ్ఞప్తి చేశారు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయక విద్యార్థులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారని గత ప్రభుత్వం యువత. విద్యార్థుల పోరాటంతో అధికారంలోకి వచ్చి హామీల అమలు చేయకుండా కాలయాపన చేశారని, వారికి అధికారంలోకి రాకుండా గోరి కట్టారని, ఈ ప్రభుత్వం కూడా గత పాలకులు లాగా కాకుండా విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం..!

**హైస్కూల్ చుట్టుపక్కల మందు, సిగరెట్ అముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్**

**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జులై 16:** జూలూరుపాడు మండల పరిధిలోని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రభుత్వ హైస్కూల్, వినోబా నగర్ గ్రామంలో పాఠశాలల చిట్టుపక్కల పరిసర ప్రాంతాలన విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ విద్యార్థులతో కలిసి పరిశీలించచారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో కిరాణా షాప్, మందు సీగరేట్ అమ్మకాన్ని నిషేధించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండాలన్నారు. మత్తుపదార్థలు డ్రగ్స్ జీవితాలను పాడు చేస్తాయని అన్నారు. స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేసి పాఠశాల దగ్గర షాపుల్లో మందు, సిగరెట్ అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలని తెలియజేస్తామన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువులోనూ, ఆటల్లోనూ ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పృధ్వి, యశ్వంత్,భూపతి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**12తులాల బంగారం, 30తులాల వెండి, 25వేల నగదు,బైక్, మొబైల్ స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డిఎస్పి శివరాంరెడ్డి**





**నల్లగొండ జులై 16 (ప్రజాదర్బార్)** గత కొంత కాలంగా నల్లగొండ జిల్లాలో తాళం వేసిన ఇళ్లల్లో పగలు, రాత్రి సమయాల్లో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసుల అరెస్టు చేశారు.

ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి శివరామిరెడ్డి వెల్లడిస్తూ నల్లగొండ జిల్లాలో తాళం వేసిన ఇళ్లల్లో పగలు, రాత్రి సమయాల్లో అలాగే బైక్ డీక్కి ల నుండి దొంగతనాలు జరుగుతున్న నేపథ్యం లో నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సిసిఎస్, నల్లగొండ వన్ టౌన్ పోలీసులు, చందంపేట్, పెద్దవూర పోలీసులు వివిధ ప్రాంతాలలో వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో బుధవారం ఉదయం చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఆపి "పాప్లాన్ డివైస్" (వేలిముద్రాల తనిఖి పరికరం) తో చెక్ చేయగా వీరు పాత నేరస్తులు అయిన బీసపోగు శాంసన్ మరియు కండర కొండ కృష్ణ కిశోర్ గా గుర్తించడం జరిగింది.

ఈ ముఠా సభ్యులను పట్టుకోవడంలో నల్గొండ డి.ఎస్.పి. కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్. జితేందర్ రెడ్డి, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న ఆద్వర్యంలో సిసిఎస్, ఎస్ఐ శివకుమార్, విజయ్ కుమార్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, సిసిఎస్, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, నాగరాజూ, వహీద్ పాషా, సిసిఎస్, కానిస్టేబుల్స్ గులాం దస్తాగిరి, గణేశ్ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ లను ప్రకటించారు.





# అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం



**ఖమ్మం ప్రతినిధి, జులై 16 (ప్రజాదర్బార్) :** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా, మహా పూర్ణాహుతితో ముగిసింది. ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు. 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమంను విజయవంతం చేశారు. సుమారు 2 వేల మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలని, రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దలను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ... ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతిత్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ, యశ్వంత్ శర్మ, నందుల ఉదయ్ శర్మ, మట్టపల్లి మల్లికార్జున శర్మ, ఇంగువ రామకృష్ణ శర్మ, కురిమేటి రామకృష్ణ శాస్త్రి, నరేంద్ర చారి, నాగేంద్ర చారీ, ఇంగువ పూర్ణానంద శర్మ, ఇంగువ సంగమేశ్వర ప్రసాద్, చిలకమర్రి స్వామి నాథన్, చిలుకూరి నాగమూర్తి, ఉమేష్ బాజీపేయి, బుర్ర సుందర్ కుమార చార్యులు, తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పబ్లిక్ గార్డెన్ వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి

**సీఐ ఆదేశం**



**వరంగల్ క్రైమ్, జూలై 16 (ప్రజాధర్బార్):** పబ్లిక్ గార్డెన్ సమీపంలో పెరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని చిరు వ్యాపారస్తులకు వరంగల్ పోలీసులు సూచించారు. గురువారం పబ్లిక్ గార్డెన్ అనుకుని ఉన్న చిరు వ్యాపారస్తులతో పోలీసులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పబ్లిక్ గార్డెన్ పరిసరాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజల రద్దీ అధికంగా ఉంటుందని, ఇదే సమయంలో బైకు దొంగతనాలు ఎక్కువగా నమోదవుతున్నాయని సమావేశంలో ప్రస్తావించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు అత్యవసరమని ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ "సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అనేక నేరాలను సమర్థవంతంగా కట్టడి చేయవచ్చు. దొంగలు నేరాలకు పాల్పడటానికి వెనుకాడతారు. ఒకవేళ నేరం జరిగినా నిందితులను త్వరగా గుర్తించి పట్టుకోవడానికి సీసీ ఫుటేజీలు ఎంతో సహాయపడతాయి" అని వివరించారు. వ్యాపారస్తుల భద్రతకు, ప్రజల ఆస్తుల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలకంగా మారాయని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ఎస్సై సదానందం, ఏఎస్ఐ రఘునారెడ్డి, బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగిరాల గ్రామ పంచాయతీ

# భవన నిర్మాణానికి శంకుస్థాపన

**స్వగ్రామానికి శిలాపడగ వేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి**



**కొందుర్గు, జూలై 16 (ప్రజాదర్బార్):-** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని ఆగిరాల గ్రామం అభివృద్ధి బాటలో మరో పెద్ద అడుగు వేసింది. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, స్వయంగా శంకుస్థాపన చేసి, అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆగిరాల నా జన్మభూమి మాత్రమే కాదు, నా హృదయానికి చెరిగిన చోటు. ఈ గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఈ కొత్త పంచాయతీ భవనం గ్రామ పరిపాలనలో పారదర్శకతను, సమర్థతను తీసుకొస్తుంది. గ్రామ ప్రజల అవసరాలను నేరుగా అందించే కేంద్రంగా మారుతుంది. ఇది కేవలం ఒక భవనం కాదు %-% ప్రజలకు నమ్మకాన్ని కలిగించే ప్రతీక అని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయగా, మండల అధికారులు, పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ భవనం ఆధునిక సదుపాయాలతో, కార్యాలయ గదులు, రికార్డుల నిర్వహణ గది, గ్రామసభ కోసం సమావేశ మందిరం, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం వంటి వసతులతో నిండి ఉండనుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, మరియు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. అభివృద్ధి దిశగా గ్రామం వేగంగా సాగుతుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, సంఘాలు కూడా సులోచన కృష్ణారెడ్డిని అభినందిస్తూ, ఆయన చేసిన కృషికి మెచ్చుకున్నారని సమాచారం. ఇకపై గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇతర గ్రామాల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ గ్రామంలోనే అన్ని సేవలు అందుబాటులో ఉండనున్నాయి. పంచాయతీ కార్యకలాపాలకు ఇది కేంద్ర బిందువుగా మారుతుందన్న అభిప్రాయాన్ని గ్రామ సర్పంచ్, ఇతర పంచాయతీ సభ్యులు వ్యక్తం చేశారు. సమారోపంగా, ఆగిరాల పంచాయతీ భవనానికి శంకుస్థాపన ద్వారా గ్రామానికి ఒక కొత్త శకం ప్రారంభమైందని, ఇది ప్రజల ఆశయాలకు న్యాయం చేసే ప్రగతిపథంలో మరో మెట్టు అని స్థానికులు అభినందిస్తున్నారు.

# మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రజాదర్బార్ జులై 16**

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించి వర్షన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహి ళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసి బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డు ల అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40.కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు ముందుంటారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యావార వేత్తలుగా తయారు చేయనున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా వార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మ హిళా సంఘాల ద్వారా 3 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ హసన్ పర్తిలో ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేల చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హసన్ పర్తి, పర్వతగిరి, వర్షన్నపేట లోని 3 మహిళా సమాఖ్యలకు కోటి 18 లక్షల వ్యయంతో 3 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి మహిళలచే ఆర్టీసీ కు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిఆర్డీవో ఆధ్వర్యంలో 16 కేంద్రాల ద్వారా165 మందికి మహిళలకు కట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. రాష్టంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ. ఐదు వందలకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి నాకంటూ సొంత ఇల్లు ఉండాలి అనేది కల గానే మిగలకుండా ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా మంజూరు చేస్తూ నిరుపేదల కలలను నిజం చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహిళలు రానున్న రాజకీయాల్లో మహిళలకే ప్రాధాన్యం ఇచ్చుటకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా క్యాంటీన్లు, వడ్డీలేని రుణాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టు పనులతో పాటు త్వరలో వర్ధన్నపేట మండలం లోని కాత్రియాల మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళా సాధికారితకు టీం వర్క్ పని చేయాలనికలెక్టర్ పిలుపు నిచ్చారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ల ద్వారా కిషోర్ బాలికల పథకం కొనుగోలు కేంద్రాలు ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్, సోలార్ ప్యానల్స్, పెట్రోల్ బంక్ ల వంటి పథకాలు మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం మహిళ శిశు అభివృద్ధి శాఖ, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో యూనిసెఫ్ ఎన్జీవో ఆధ్వర్యంలో స్నేహ (సొసైటీ ఫర్ న్యూట్రిషన్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ యాక్షన్) కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మధ్యాహ్నం బోజన పథకంలో ఉపయోగించే పప్పులు కూరగాయలు తదితర గ్రాసరీస్ లను మహిళా సంఘాల ద్వారా సేకరించుటకు ఒక వినూత్న ప్రయత్నాన్ని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి ద్వారా మరణించిన వారి కుటుంబాలకు భీమా క్రింద 27 మందికి 32 లక్షలు, 2497 ఎస్ హెచ్ జి లకు 7.76 కోట్ల రూపాయల వడ్డీలేని రుణం, 609 ఎస్ హెచ్ జి లకు రూ 40.47 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా పర్వతగిరిలో రూ 4 కొట్ల 76 లక్షల విలువగల రెండు వ్యవసాయ గోడౌన్ల ను మండల మహిళ సంఘానికి, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ మహిళ రైతులకు కేటాయించిన మంజూరు పత్రం అందించారు.

అనంతరం స్వయం సహాయక సంఘాలచే ప్రదర్శించిన ఉత్పత్తులను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ డైరెక్టర్ నవీన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనూ శ్రీను,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.



# చండీ యాగానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అర్చక సంఘ ప్రతినిధులు, పురోహితులు**

**పేటలో అర్చక సంఘ కార్యాలయ ఏర్పాటుకు 200 గజాల స్థలాన్ని కేటాయిస్తామన్న రాజ్ కుమార్ రెడ్డి**

**హర్షధ్వానాలను వ్యక్తం చేసిన అర్చక సంఘ సభ్యులు, పురోహితులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 16 ( ప్రజా దర్బార్):**

ధూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కాచిగూడలోని తూల్జాభవన్ లో బుధవారం నిర్వహించిన పంచకుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. రాజ్ కుమార్ రెడ్డికి అర్చక సంఘం ప్రతినిధులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకుముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన యాగానికి మాజీ ఎంపీ సముద్రాల



వేణుగోపాలాచారితో కలిసి రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవచారి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘ సమావేశానికి రాజ్ కుమార్ రెడ్డి లక్ష



రూపాయలను అందజేయడం అభినందనీయమని అన్నారు. పేటలో అర్చక సంఘ కార్యాలయానికి 200 గజాల స్థలం: రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘ కార్యాలయ ఏర్పాటు కోసం 200 గజాల స్థలాన్ని కేటాయించనున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. దీంతో అర్చకులు హర్షధ్వానాలను వ్యక్తం చేశారు. ఇప్పటికే సంఘానికి లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. అర్చక సంఘానికి స్థలాన్ని ప్రకటించిన రాజ్ కుమార్ రెడ్డిని వేణుగోపాలాచారి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో అర్చక సంఘం ప్రతినిధులు, వేణుగోపాలా చారితో కలిసి రాజ్ కుమార్ రెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవశర్మ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, అర్చక సంఘ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.



## నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో

# సత్తా చాటిన ఎక్సలెంట్ భాష విద్యార్థులు

**పినపాక, జులై 16, ప్రజాదర్బార్:**

పినపాక మండలంలోని ఎక్సలెంట్ భాషా హై స్కూల్ కు చెందిన రామటెంకి స్నితిక్ , సాలెద్ర ప్రీతం యాదవ్ అనే విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల మంది విద్యార్థులు పోటీ పడ్డ పరీక్షల్లో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం ఎక్సలెంట్ భాష హై స్కూల్ కి మాత్రమే సాధ్యమని అన్నారు . సందర్భంగా రామటెంకి స్నితిక్ , సాలేంద్ర ప్రీతం



యాదవ్‌లను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరెస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బందారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైన్స్ షాపులో 21 సంవత్సరాలు

# ఉంటేనే మద్యం అమ్మకం

**గ్రామాల్లోని కిరాణా షాపు లో 16 సంవత్సరాలు ఉన్న మందు**

**వైన్ షాపు ఉదయం 10 గంటలకు ప్రారంభం అయితే**

**బెల్ట్ షాపు లో తెల్లవారుజామున 5 గంటల నుంచే ధాబాలలో సిట్టింగ్‌తో బలే గిరాకీ**




**కడ్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి జూలై 16:**

మద్యం దుకాణాల్లో కాకుండా బయట ఎక్కడపడితే అక్కడ విక్రయించరాదని ఆదేశాలున్నాయి. అయినా నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదని తెలుస్తోంది. దీంతో మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్టు షాపులు చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టు షాప్ లు అందుబాటులో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలీ డబ్బులు షాపులకు పెట్టాల్సి వస్తుంది. బెల్ట్ షాప్ లు గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పొద్దంతా పని చేసి డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. సంపాదన సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మద్యానికి ఖర్చు చేస్తుండడంతో వారి కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు. మద్యానికి బానిసలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయాన్నే వివిధ ప్రాంతాలలో బెల్టు షాపులకు చేరుకొని ఉద్దెర పెట్టి అప్పుల పాలవుతున్నారు. బెల్టు షాపుల దందా మూడు బాటిళ్లు ఆరు కాసులుగా తయారైంది. అధికారుల కనుసైగలలోనే ఈ తంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కడ్తాల్ అమనగల్ మండలాల పరిధిలో భారీగా బెల్టు దుకాణాలు కొనసాగుతున్నాయి. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని తెలుస్తోంది. ప్రతి నెల ముడుపులు అందడంతో వారు బెల్ట్ దుకాణాల పై దృష్టి సారించడం లేదని స్పష్టమౌతుంది. మద్యం షాపుల ప్రతి నెల కొన్ని కోట్ల మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. వైన్స్ సంబంధించి ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటలు, బార్లకు ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు చేపట్టాలి అనే నిబంధనలు విధించారు. దీంతో ప్రజారోగ్యానికి చిల్లు పడుతోంది. బెల్టు షాపుల్లో ప్రతి క్వార్టర్కు రూ.10 నుంచి రూ. 30 వరకు ఒక్కో బీరు సీసా మీద రూ. 50 అదనంగా తీసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. గ్రామాల్లో చీప్ లిక్కర్ విక్రయాలు బాగా పెరిగాయి. వాటిలో కూడా కల్తీ మద్యం కలుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు.

**పేరుకే కిరాణం.. అమ్మేది మధ్యమే..**

కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో తెల్లవారే వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు.



దాంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో, ధాబాలలో పెద్ద పెద్ద ఫ్రీజర్లు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. మద్యం మత్తులో అక్కడే ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కడ్తాల్ అమనగల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో కల్తీ మద్యం తెప్పించి అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

ఇంచుమించు ప్రతి గ్రామంలో మద్యం దుకాణాలు వెలిసి ఊరంతా ఏరులై పారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నా ఇప్పటివరకు ఏ బెల్టు షాపు పై దాడులు చేసిన దాఖలాలు లేవు. బెల్టు షాపుల నిర్వాహకుల దగ్గర మామూళ్లు తీసుకోవడంతోనే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కడ్తాల్ అమంగల్ మండలాల పరిధిలో వెలుస్తున్న బెల్టు షాపులను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు



### మోయి సుజాత ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం




**అల్వాల్, జూలై 16 (ప్రజాదర్బార్) :**
అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి మహాత్మా గాంధీ నగర్ లో సమాజిక సేవకురాలు, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మోయి సుజాత ఆధ్వర్యంలో ఏఐజి హాస్పిటల్, గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహన వైద్యశిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో పలు సామాజిక సేవలతో పాటు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మోయి సుజాత తెలిపారు. 20 సంవత్సరాలు పైబడి ఉన్న మహిళలకు మాత్రమే రొమ్ము క్యాన్సర్ పరీక్షకు అర్హులని, వారు పరీక్షలు



చేయించుకోవచ్చు అని సూచించారు. ఇటీవల కాలంలో మహిళలకు రొమ్ము క్యాన్సర్ రోజురోజుకు పెరుగుతుందని, ముందుగా గుర్తించి చికిత్స చేయడంతో సులభతరం అవుతుందని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రారంభ దశలో కనుగొనబడితే రొమ్ము తొలగింపు అవసరం లేదని వెల్లడించారు. ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా మహిళలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా ఆఫీస్ ఇంచార్జ్ మరిపి ప్రసన్న, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు మోయి ప్రదీప్, ఏఐజీ హాస్పిటల్, వైద్యులు, గ్రాన్యూల్స్ ఫార్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్థిని అక్రమంగా వాడుకుంటున్నా

# వారిపై చర్యలు తీసుకోవాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నాయకులు**

**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి:**
బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శంకరపట్నం తహసీల్దార్ సురేఖకు వినతిపత్రం సమర్పించారు. శంకరపట్నం గ్రామంలో పాపయ్య పల్లె రోడ్డులో మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధుల ద్వారా నిర్మించిన %ూజుౌా% (ఎస్ ఈ ఆర్ పి) ధాన్యం నిల్వ గోదామును గత పదేళ్లుగా అద్దె చెల్లించకుండా కొందరు రైస్ మిల్లు యజమానులు అక్రమంగా వాడుకుంటున్నారని అనిల్ ఈ సందర్భంగా ఆరోపించారు. దీనిపై తక్షణమే విచారణ జరిపి, అక్రమంగా వాడుకున్న వారి నుండి అద్దె వసూలు చేయాలని,



ప్రస్తుతం వాడుకునే కాలానికి టెండర్లు పిలవాలని వారు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంగల రాములు, పలకల రాజిరెడ్డి, జంగ జైపాల్, కనకం సాగర్, రాసమల్ల శ్రీనివాస్, కోయడ కుమార్ యాదవ్, చెర్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, ఎలుక పెల్లి సంపత్, దాసరి సంపత్, వడ్లకొండ రాజేందర్, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

### అంతంపల్లి గ్రామంలో

# ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

**అంతంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 16 (ప్రజా దర్బార్ ):**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో ప్రదమికొన్నంత పాఠశాలల్లో సమగ్ర శిక్షా లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉచిత నోటు పుస్తకాల్లు పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు సార్ మాట్లాడుతూ ఉచిత పుస్తకాలు ఉచిత దుస్తులు ఉచిత నోటు పుస్తకాలు ఉచిత విద్యా అందించడం వల్ల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు.అదేవిధంగా క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చదువు నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు పరుశురాం వాలంటరీ దానయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# తుమ్మలపల్లి యువతికి సీఎం రిలీఫ్ ఫండ్

**పిట్ట అనితకు ఆర్థికసాయం**

**అనారోగ్యంతో బాధపడుతున్న పిట్ట అనితకు ప్రభుత్వం అండగా ట్రస్టుగా నిలిచిన స్థానిక టీఆర్ఎస్ నాయకులు**

**కొందుర్గు జూలై 16(ప్రజాదర్బార్):-**
జిల్లేడు చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పిట్ట అనిత అనిల్ కూతురు ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురవడంతో వైద్యం కోసం భారీ ఖర్చులు ఏర్పడ్డాయి. ఆ సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా ఊత మివ్వాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి చెక్కును అందజేశారు. ఈ చెక్కును ఆమె కుటుంబానికి అధికారికంగా అందజేసిన వారు మండలంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, అహర్నిశలూ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు ఆఫీస్ బాయ్, కొందుర్గు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిధర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాబురావు, తమ గ్రామానికి అభివృద్ధి పనులపైనే దృష్టి పెట్టిన సర్పంచ్ పిట్టా ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ బంగారు గోపాలు, మండల ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలకు నిస్వార్థంగా అండగా నిలుస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పిట్ట అనితకు అందించిన సాయం వైద్యానికి ఉపయోగ పడుతుంది. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ముందునుండి పాటిస్తున్న పార్టీ విధానాల వల్లే ఈ సహాయం సాధ్యమైందని



వారు పేర్కొన్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఈ సాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పిట్ట అనిత త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

వైద్య ఖర్చులతో ఆ కుటుంబం తీవ్రంగా నలిగిపోతున్న సమయంలో ఈ సహాయం వారి మనోధైర్యాన్ని పెంచిందని తెలియ జేశారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు అనిత కుటుంబానికి అండగా నిలిచిన విధానం మరింత హృద్యంగా నిలిచింది. ప్రజల పక్షాన నిలిచే నాయకులు, వారి తపన, ప్రభుత్వ సహాయ పథకాలు కలిసొచ్చినప్పుడు ఎంతటి భరోసా కలుగుతుందో ఈ ఉదంతం నిరూపించింది.

# ఫోటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యం నేర్చుకోవాలి

**ఫోటో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి భరోసా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్**

**ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్**

**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ జూలై 16**
ఫోటో, వీడియోగ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకోని వృత్తినైపుణ్యం పెంచుకోవటంతోనే భవిష్యత్తు ఆదారపడి ఉందని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె.హుస్సేన్ అన్నారు. కారేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు వృత్తే ఆస్తి అని దానిలో సృజనాత్మకత చూపగల్గితే అందరి అభిమానంతో పాటు తన అభివృద్ధి కి బాటలు వేస్తుందన్నారు. నేడు ఫోటో, వీడియో గ్రాఫర్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. సాంప్రదాయ చిత్రీకరణతో పాటు కస్టమర్ల అభిష్టం మేరకు సాంకేతికతను జోడిరచాల్సి ఉంటుందన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 కట్టితో రూ.1.70 లక్షలు భీమా, రూ.100 కడితో రూ.2.50లక్షలు భీమ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 138 మంది



మృతుల కుటుంబాలకు సుమారు రూ.3 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. కుటుంబ భరోసాకు ప్రత్యేక యాఫ్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

**నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**
కారేపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి యర్రబోలు సైదిరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్‌కుమార్, కోశాధికారి నీరుడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, అలెం లింగ రాజు, నాగేష్ , నాయకులు నాగరాజు దేవర, వేముల నర్సింహారావు, కనికొండ అశోక్, తిరుమలరావు, కనకరావు, బాబా, కమతం రఘు, ఎస్.అదినారాయణ, లక్ష్మన్, రియాజ్, సీహెచ్.రాధాకృష్ణ, కుమ్మరి పాపారావు, కన్ని, అన్వర్, కొండ జ్యోతిబాసు, మేదరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట

**గ్రామీణ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర అభినందనీయం**

**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం**

**సిగాచి పరిశ్రమ ఘటనలో కలెక్టర్ ప్రావిణ్య శ్రమ ప్రశంసనీయం**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**మహిళా సంఘాలకు 58.24 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ**

**11.8 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**

**పటాన్ చెరు, జూలై 16, (ప్రజాదర్బార్):**
గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు,




4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11 కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని.. ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు. ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు



చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.

నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం..
ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డిఆర్డిఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com